అంధ్ర కథ — వివిధవ్యాసానుబంధం

బ్రతక నేర్చినవాడు

చిన్నకథ

రచన
శ్రీ వి. యస్. చెన్నూరి

నేషనల్ రెస్టారెంటులోంచి కమ్మగా నేతి వలహారాల వాసన ముమారిస్తోంది. టేబుల్లో డబ్బులున్న మగరాయిళ్ళు రీమాగా లోపలికి నడుస్తున్నారు. సుష్టుగా పెక్కి, ద్రేపు మీద తేపుకుంటూ బయటపడుతున్నారు. టేబుల్లో డబ్బుల్లేని దౌర్భాగ్యులు జేబులు తడుముకుని, ముఖాలు మాడ్చుకుని హోటలు వేపూ, హోటల్లోంచి బయటపడే మగరాయిళ్ళ వేపూ అదోలాచూచి, బయటగా నిట్టూర్చి, కాళ్ళీడ్చుకుంటూ వెళుతున్నారు.

హోటలుముందు పేవుమెంటు మీద నుంచుని కాసేటి అడుక్కుంటున్న నారిగాడి కడుపులో ప్రేవులు గుడగుడమన్నయ్.

నిన్నట్రేతిరి యే తల్లో దయతలిచి పిడికెడు మెరుకులు, దోసెడు గంజిపోసి పుణ్యం కట్టుకుంది. అంతే. నిద్దర్లేసి యే ముదనష్టపు ముఖం చూచాడోగాని, చిల్లికాని పుట్టలేదు. చెవులు మూతలువడుతున్నయ్. నరాలు గుంజుతున్నయ్ పాపం. నుంచోలేక గంగిరావి చెట్టుమీదన, మంచున్న పళాన కూలబడి, హోటల్లోంచి బయటబడే జనంవేపు ఆశగా చూస్తూ కూచున్నాడు

ఓ లావుపాటి ఆసామి కొంటల్లో బిల్లు చెల్లించి, బొజ్జ తడుముకుంటూ వొస్తున్నవాడల్లా నారిగాడివేపు చూచి, చడుక్కున జేబులో చెయివేశాడు నారిగాడికి పోయిన ప్రాణాలు లేచివొచ్చినై. గబుక్కున లేచి ఎదురెళ్ళాడు "బాబ్బాబు యెయ్యాలు బతకాలి" అంటూ దోసిలి చాచాడు ఆ లావుపాటి మనిషి. జేబులోంచి తీసిన అణాకాసుని మువి వేళ్ళతో గట్టిగా పట్టుకుని, నారిగాడి వేపుయిన చూడకంగా. కిళ్ళీకొట్టువేపుకు నడిచాడు. నారిగాడి కడుపులో గతుక్కుమంది. ఉస్సురు మంటూ, తిరుగా ఆ చెట్టుకిందే కూలబడ్డాడు తుమాటు నారిగాడి కళ్ళు గిర్రున తిరిగాయ్ వొళ్ళంతా చెమటలుపోసి ముద్దయింది "ఇన్సు! ఏం బతుకో యదవబతుకు" అని విట్టూరుస్తూ చెట్టుకు చేరగిలబడ్డాడు.

ఆకగాడి కళ్ళు వున్నట్టుండి హోటలు ముందున్న మిఠాయి దుకాణంమీద పడింది. రోజూ చూస్తున్న దుకాణమే అయినా, యీరోజు కొత్తగా కనిపించింది వాడికళ్ళకి

తళతళలాడుతున్న ఇత్తడి పళ్ళెరాల్లో అల్లుముద్దలు, జిలేబీ తుట్టలూ—ఖర్జీ పిళ్ళలూ—మైసూర్‌పాకం—బాదంహల్వా—పాల్కోవా. పేర్చుడు పేర్చుడుగా పేర్చి వున్నయ్. పేదిపేది వక్కోరీలూ-తాళవ్రుపాపులా పెనగలూ-జీడిపప్పూ. పళ్ళెరాల వెంబా పోసివున్నయ్.

వారిగాడి కళ్ళు వుర్రిపోయినై.

మొన్నొహాడు చెత్తడబ్బా కెలుకుకోంటే, ఏ పుణ్యాత్ముడో తిని పారవేసిన అరటిల్లోంచి వచ్చగా తగుక్కుమంది చిన్న జిలేబీ ముక్క. దాన్ని భద్రంగా మువి వ్రేళ్ళతో నొక్కిపట్టి పైకెత్తాడు. యేదో కమ్మని వాసన కొడితే నారిగాడి నోట్లో నీళ్ళూరింది. గబుక్కున నాలికమీద వేసుకొని చప్పరించాడు. ఎంత కమ్మగా వుందని!

నారిగాడినోట నీరూరింది

వెంటనే యేదో తప్పుచేసిన వాడికి మల్లే చుట్టూ కొయక్కుని,—"అహ్హా! అవన్నీ గొప్పోల్లు తినేవి" అనుకున్నాడు

వెంటనే నారిగాడికో సందేహం తట్టింది—"ఏం? పేదోళ్లు మాత్రం తిన్లేరా?" అని

"ఎందుకు తిన్లేరు?—బాగా తినొచ్చు కాని, పేదోళ్ల కెట్టాహొత్తయ్? డబ్బులు కావొద్దూ కొనుక్కుతినేందుకు?

"అవును అల్లకి డబ్బులున్నయ్. కోరినవి కొనుక్కుతింటాడు"

"అయితే అల్లకెక్కడి దంతడబ్బు?"

"కట్టవడి సంపాయిత్తే"

"మరి నేమా మాయదారి రోగమొచ్చి వొల్లు గుల్లచెయ్యకమునుపు రెక్కలించుకుని కట్టవల్సా? యేం బాముకున్నాను?"

"అదంతా పూర్వజల్మంలో చేసుకున్నవున్నేం"

"అవును మొన్న రామ్మందిరంలో పురాణంసదివే బావనయ్య అదే చెప్పాడు యీ జల్మంలో ఇంత దరమంసేత్తే వొచ్చే జలమంలో యింతకి రెండింతలు దేమురుమన కిత్తారంట"

"అయితే అల్లంతా పెట్టిపుట్టినోల్లన్న మాట?"

"మరే—"

"నేను పోయిన జలమంలో ఎవరికీ దరమం చెయ్యనేదు కామోసు"

"అవును."

"పతే యీ జల్మలోనూ వోరికి పెట్టనే దుగందా—మరి, వొచ్చే జలమలోనూ యీ ముష్టిబతుకే?"

"కాక?"

నారిగాడి గుండెల్లో రాయిబడ్డట్టయింది.

"మరి ఆ వొచ్చే జలమలోనో?"

"అప్పుడూ అంతే"

"ఈ ముష్టోల్లకెప్పుడూ ముష్టిబతుకే?" ఈ దపా నారిగాడికి గట్టిసందేహమే వొచ్చింది.

"ఇదేంది! ముష్టోల్లకెప్పుడూ ముష్టిబతుకే— మనక్కలగందే వొరికి పెట్టేలేమాయ! వొరికి పెట్టందే మనక్కలగ్గపాయి పెల్లికాందే పిల్ల పుదరదాయ! పిల్ల పుదరందే పెల్లికాదాయ—యెక్కడా దీనికంతు?

దేమురు దరమ పెట్టవంటారు గంటా—ఇదేం దరమం? ఛస! దీంట్లో యేదో కిటుకుంది.

కొను, మొన్న సెందరయబాబు గూడెంలో మీటింగు చెప్పాడు. గొప్పోడూ, పేదోడూ అనేది మణుసులు సేసిందేనంట, పేదోళ్ల కడుపుమీద గొప్పోళ్ల మేడలు కడుతుందరంట. నిజమే లేకుంటే ఆళ్లకెక్కడిదంత డబ్బు?"

నారిగాడి తలకి పేడెక్కిపోయింది

"చచ! యేకట్టం యరక్కుండానే బోగాలు అనుబవిత్తున్నారు"—పళ్ళు నటపట కొరికాడు.

ఎవరోకుర్రాడు బొచ్చుకుక్కకి మిఠాయి తినిపిస్తున్నాడు. బలవంతాన నోరు తెరచి మిఠాయి దాని నోట్లో కుక్కుతున్నాడు. వారిగాడి కడుపులో ప్రేవులు గుడగుడమన్నయ్

"బాబ్బాబు! ఓ ముక్క"

కుర్రాడు నారిగాడివేపు అదోలా చూచి, కుక్కని బరబర లాక్కుని తనదారిని తాను వెళ్ళిపోయాడు.

నారిగాడు అలాగే నుంచుని చూస్తుండిపోయాడు

మిఠాయి దుకాణం చుట్టూ యీగలు ముసురుకున్నట్టు మనుసుయకున్న జనం. దుకాణదారుడు అదేంవిగా పొట్లాలు తట్టి పడేస్తుంటే గద్దలు తన్నుకుపోయినట్టుతన్నుకుపోతున్నారు

నారిగాడి తుప్పుపట్టిన బుర్రలో యెలాగో మెరపులా ఓ ఆలోచన మెరసింది

"అవును ఆ పనే చెయ్యాలి"

నారిగాడి వొంట్లో అప్పటికప్పుడు వేడి రక్తం తయారయింది నరాలు బలాన్ని పోసుకున్నయ్ ధైర్యంతో ముందు కడుగేశాడు

వెంటనే ఆగిపోయాడు.

"చచ, యేందిదీ? పాపు బుద్ధి!"

అడుగు ముందుకు సాగలేదు.

"మరి, యీల్లు మాత్రం పేదోల్ల నోల్లు కొడుతుండ్లా?"

"పితిలేని వోళ్ల చేత్తే, మన మూ చెయ్యాలనుందా?"

"మరి, యెట్టా బతకడం?"

నారిగాడి కడుపులో ప్రేవులు గుడగుడమన్నాయ్.

"యామైనా సరే."

నారిగాడు నలువేపులా తేరిపారజూచాడు. ఎవరి అవుసరంలో వాళ్లున్నారు ఎవరూ తన్ను గమనించడంలేదు ధైర్యం చేశాడు ముందు కడుగేసి. గబుక్కున పళ్ళేరంలో చెయివేసి గిబ్బెను తీసి కొంగులో పోసుకున్నాడు. మరో గిబ్బెనుకోసం పళ్ళేరంలో చెయిదెటాడో లేదో, ఎక్కణ్ణించో ఏరుగులాంటి కేక నారిగాడి చెవుల్లో గింగురుమన్నది పాపం, యేం చెయ్యడానికీ తోచక, ఎరుగులంకించుకున్నాడు.

ఏం లాభం?—ఎంతదూరమని పరుగెత్తగలడు?—ఏదో బరువుగా తుంటిమీద పడింది మడేమె జెళకింది. "అమ్మబాబోయ్" అని గావు కేకపెట్టి కుప్పగా నేలకూలాడు. అసలే చెవుల్లో ప్రాణం పెట్టుకుని వున్నాడాయె! దెబ్బతో స్పృహ తప్పి పడిపోయాడు

తెలివొచ్చాక కళ్ళుతెరిచి చూచేసరికి దేవలోకంలో వున్నట్టనిపించింది నారిగాడికి మెత్తనిపరుపు పరచిన మంచంమీద తనూ-పైన గిరగిరా తిరిగే పంకాలు—అద్దంలాంటి లకు మల్లే శుభ్రంగా వున్న గోడలు—నారిగాడి కిదంతా అయోమయంగా వుంది

"ఇదేంది—నే బిక్కుడి కెట్టా వొచ్చినట్టు" అని అనుకొంటూ, పక్కకు పొర్లాడుతుంటే యెముక కలుక్కుమంది.

"అమ్మబాబోయ్" పొరిశేక పేళాడు

"కదలకండా పడుకో—తుంటి యెముక విరిగింది," పక్కన నుంచున్న కళ్ళద్దాల దొరసాని అరిచింది కీచుగొంతుతో.

"తుంటి యెముకే?—నే నెట్టా బతికేదీ?" అనుకున్నాడు.

"అయినా, కావలసిందే, నేం జేసిన పాడు పనికి." తన్ను తాను తిట్టుకున్నాడు

కళ్ళద్దాల దొరసాని గ్లాసులో యేదో మందు తెచ్చి నారిగాడి నోట్లోపోసి వెళ్ళింది

వొద్దాయ్ కంచం విండా బువ్వపట్టుకొచ్చి యిచ్చి వెళ్ళాడు బువ్వ చూచేసరికి నారిగాడికి పోయిన ప్రాణం లేచివొచ్చినట్టయింది బంగాళాదుంపల కూరతో తట్టెడు బువ్వా నొప్పళంగా లోంచేసి, త్రేన్చుమని ఓ తేపు తీశాడు. పాపం, యెన్నాళ్ళయిందో ఆ ప్రాణం అలాంటి భోజన భోంచేసి.

రోజూ ఉదయం గ్లాసెడు అవుపాలూ—రొట్టెముక్క—రెండు పూటలా బంగాళాదుంపల కూరతో తట్టెడు బువ్వ దొరుకుతోంది. గాయకవాదాపెడితే పెట్టింది గాని, కడుపుకు మాత్రం వస్తులేకుండా గడిచిపోతోంది "ఇక్కడే వుండిపోతే ఎంత బావుణ్ను" అనుకున్నాడు

"నాయానిక్కాలం గాదు. నేంజేసిన పనికి యిదా నిచ్చ?" నారిగాడు నవ్వుకున్నాడు.

రోజులు దొర్లాయి నారిగాడి గాయం నయమైంది. ఆసుపత్రి అధికారులు—ఇహ పోవొచ్చన్నారు.

నారిగాడు బయటికి నడిచాడు.

"మళ్ళీ ఆ వస్తుల బతుకెట్టా బతకను?—ఆ గంగిరావి చెట్టు కింద యెండలో వానలో పడిగాపులు పడాలా?—ఆళ్ళందరూ నన్ను దొంగను చూచినట్టు చూత్తారు. నన్ను తన్ని తలమతారు. నేను బతికేదెట్టా?"

అలోచిస్తూనే నడుస్తున్నాడు.

"యామైనా సరే, యిక నేదా ముష్టిబతుకు బతకను" అనుకున్నాడు.

క్షణం ఆగి, యేదో అహాయిత్యంచేసే వాడికి మల్లే దరవరా ఎక్కడికో నడిచి వెళ్ళిపోయాడు.

నారిగాడిన్నాడు పూర్తిగా మారిపోయాడు. చిరిగిన బట్టలూ—మాసిన గడ్డం—చిత్రంలా మాయమైంది. ఇప్పుడు నారిగాడి జేబులు విండా డబ్బులుంటయ్. బస్సు స్టాపింగు వద్ద జనం రద్దీగావున్నదో టాక్సీల్లోడుతూ కనిపిస్తాడు.

ఎవరేనా మీరేం చేస్తుంటారని అడిగితే, అదోలా నవ్వి, "యాపారం లెండి" అని అక్కణ్ణుంచి తొలిగిపోతాడు. మొత్తానికి నారిగాడు బ్రతకనేర్చాడు.

తిరువాన్‌కూర్ - కొచ్చిన్ యూనియన్ ప్రభుత్వం జారీచేసిన అప్పులో ఒక లక్ష రూపాయలను కొచ్చిన్ రేవు తీసికొన్నది.



స్విట్జర్లాండ్ వెళ్లినపుడు యూరోపియన్ దేశాలలోని ఇండియా రాయబారులతో ప్రధాని పండిట్ నెహ్రూ సమావేశమవు జరిపిన సందర్భంలో తీయబడిన ఫొటో. కూర్చున్నవారు (ఎడమనుంచి కుడికి) సర్దార్ మాలిక్ (ఫ్రాన్స్), ఎస్. ఆర్. పిళ్లై (విదేశాంగ కార్యదర్శి), బి. జి. ఖేర్ (బ్రిటన్), ప్రధాని నెహ్రూ, కె. పి. యస్. మీనన్ (రష్యా), జి ఎస్. మెహతా (అమెరికా), బి ఆర్. సేన్ (ఇటలీ, యుగోస్లోవియాలు). నిలుచున్నవారిలో ఎడమవైపునుంచి మూడవవ్యక్తి ప్రేమకిషన్ (చెకోస్లోవాకియా) ఆయన ఎడమవైపున వరుసగా పి. వి. మీనన్ (బెల్జియం), యం. జె. దేశాయ్ (స్వీడన్), యస్. దత్తు (జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్), బి. ఎస్. చక్రవర్తి (నెదర్లాండ్), వై. డి. గుణదివ్య (స్విట్జర్లాండ్)

శ్రీబాగ్ ఒడంబడిక పుట్టు పూర్వోత్తరాలు

ఆంధ్రరాష్ట్ర క్షేమం దృష్ట్యా ఆంధ్ర నాయకుల కర్తవ్యం

శ్రీబాగ్ ఒడంబడిక పుట్టుపూర్వోత్తరము లెరుగని నేటి రాజకీయ నాయకులవల్ల ప్రజలలో దీనిగూర్చి పెక్కు సంశయాలు, పొరబాటు అభిప్రాయాలు, అపోహలు వ్యాపించడం సహజం అని శ్రీ ఒడంబడికను మన శాసన సభ్యులలో చాలమంది చూచియుండరని శ్రీ నడింపల్లి నరసింహారావుగారు తమ అసెంబ్లీ ఉపన్యాసమందు చెప్పినారు ఇటీవల పత్రికలలో పడిన ఒడంబడిక ప్రతికి అసలు మూలమునకూ ఒక ప్రధాన విషయంలో కొంతతేడా యున్నది ఇంతేగాక యిందుకు సంబంధించిన అనేక ముఖ్యాంశములను సేకరించి, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నవాణ్ణి కావడంచేత, నాని నీసమయంలో ఆంధ్రమహాజనులకు ఎరుకపరచడం నా ధర్మమని భావిస్తున్నాను.

మొట్టమొదటి విషయము-ఈ ఒడంబడిక షరతులు శ్రీ॥ శ్రీ దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారి 'శ్రీబాగ్'లో జరిగినవారీ ఒడంబడికకు బాధ్యులనికాని, తుదకు ఆమోదకులుగాని కాదని మన మందరము గుర్తుంచుకొనవలెను ఆంధ్ర జాత్యభివృద్ధికై వారి విజయవాడ అభిమానము లోకప్రసిద్ధము.

రెండవది. ఈ ఒడంబడిక నెత్తిమీదనే ఈ షరతులు యెవరెవరిమధ్య జరిగినదీ స్పష్టంగా నిరూపింపబడింది. ఈ విషయమై ఈ ఒడంబడిక గూర్చి ప్రస్తావించువారెవరుగానీ నేడు విప్పరించరం కేవల ముజ్జానమైన కావలెను. లేక మోసమైనా కావలెను. ఈ భాగమున యేమున్నదనగా :

"ఇది రాయలసీమ ప్రజలయొక్కయు బరంపురం మొదలుకొని మద్రాసువరకు గల కోస్తా జిల్లాల ప్రజలమధ్య జరిగిన యొడంబడిక."

ఆరోజులలో నాయకు లింకను మద్రాసువదలుకొనలేదు. ఈ ఒడంబడికకు ముఖ్యాధ్యులగు శ్రీ పట్టాభిగారు సహా ప్రస్తుత ఆంధ్రరాజ్యమునుండి వెన్నపూసవిని విడిచిపెట్టిన యీ 1953 లో ఆ ప్రాంత వరపడియే యింకా చెల్లవలెననడం హాస్యాస్పదం. చెన్నపట్టం మనకు యెప్పుడైతే పోయిందో అప్పుడే ఇందును గూర్చి పునరాలోచన చేయడానికి ఆవశ్యకత యేర్పడింది అట్లు పునరాలోచించడం వ్యవహార ధర్మము

ఈ యొడంబడికలోని ముఖ్య సూత్రమగు "ముక్కామిపీట ప్రతుకు"కు- అనగా యూనివర్సిటీ ఒకచోట, రాజధాని వేరొకచోట, హైకోర్టు మూడవచోట అనేది-మనవారను కొనునట్లుగా శ్రీ పట్టాభిగారి స్వంతభావం కాదు. 1937 అక్టోబరులో బెజవాడలో జరిగిన ఆంధ్ర మహాసభకు శ్రీ॥ శ్రీ॥ కట్టమంచి రామలింగారెడ్డిగారు పంపిన సందేశంలో యీ విషయమై వారు సోదాహరణముగ ప్రస్తావించి, భావి ఆంధ్ర క్షేమంమాట ఎట్లున్నా దీనివల్ల అప్పటికి వారి వాత్రేతు యూనివర్సిటీ వివాదను పరిష్కరించుకొనయత్నించారు, ఆకట్టమంచివారి వత్తాన్నే అనాలోచితంగా శ్రీ పట్టాభిగారు వెంటనే అంగీకరించి, యీ ఒడంబడికను తయారుచేసి యికరులచే ఆమోదింపజేశారు కాని యీ పదకానికి వితయునదగు శ్రీ రామలింగారెడ్డిగారు తమ మరణమునకు పూర్వము యూనివర్సిటీ వాత్రేతులోను, రాజధాని విజయవాడలోను, హైకోర్టు అనంతపురంలోను స్థాపించ దగునని ఆంధ్ర మహాజనుల నుద్బోధించారు. శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారి సంతకమునే శిరసా వహింపమని కోరెది శ్రీ వంజీపరెడ్డిగారిట్టి ముఖ్య విషయములు నెఱుల మరతురో? బహుశః తెలియకయే అయి యుండును

ఈ ఒడంబడిక విషయంలో ప్రముఖపాత్ర వహించిన శ్రీ పట్టాభిగారి ముఖ్య వాదనలో గల ఒక హేత్వాభాసయే ఈ యొడంబడికకు విషబీజమని నా నిశ్చితాభిప్రాయము. "అస్తి నంపకములలో తమ్ముని కోరికను అన్నమన్నించుట ధర్మ" మని శ్రీ డాక్టర్‌గారి మతము, అప్పటివారాత్తు అప్పుడును, యిప్పుడును, మన రాయలసీమ, కోస్తాసోదరులు యత్నిస్తుండే విషయము, మన సంసారవిచ్ఛిత్తిగూర్చి కాదు-వారికిని, మనకును గల ఆస్తులపంపకము 'విషయమైనదు - ఉభయులును కలిసి ఒక నూతన రాష్ట్రాన్ని సృష్టించుటెట్లు? అనేదే మనల నెదుర్కొను ప్రధాన సమస్య. ఈ విషయం డాక్టర్‌గారికి నేటికీ స్ఫోతకం కాకపోవడం మన దురదృష్టమే.

భిక్షుకవృత్తి నిషేధం

కాలింపాంగ్, జూలై 18—

భిక్షకవృత్తినినిషేధిస్తూ భూటాన్‌లో కొత్త చట్టం అమలులోనికి తేబడింది. ఈ చట్టం ప్రకారం టిబెట్టునుంచి బిచ్చగాండ్రు భూటాన్‌కు రావడానికి వలను పడదు. టిబెట్‌లో కాబక వర్తకులు ఏర్పడినందున అనేక మంది బిచ్చగాండ్రు సరిహద్దులు దాటివస్తున్నారు

ఇండియానుంచికూడా భూటాన్‌కు బిచ్చగాండ్రు రాకుండా తగు ఏర్పాట్లు చేయబడినవి (యు. పి. ఐ)

శ్రీ గుమ్మిడిదల వెంకటసుబ్బారావు

కొండ వెంకటప్పయ్యగారి సంతకమును శిరసావహింపుదని మనల నుద్బోధించే శ్రీ సంజీవరెడ్డిగారు 1947 లో నంద్యాల రాయలసీమ మహాసభలో కొన్నిరక్షణలతో విజయవాడను ఆంధ్రరాజధాని చేయడం తమకు సమ్మతమేనని చెప్పియుండలేదా? అప్పుడు వారొనర్చినది రాయలసీమ ద్రోహమేనా? లేక ఆంధ్ర ద్రోహమా?

ఉభయపార్టీల సమ్మతితో ఈ ఒడంబడిక షరతులను మార్చుకొనుటకు ఒడంబడికయే అంగీకరిస్తున్నది. ఇందుకు శ్రీ పట్టాభిగారు కూడా ఇటీవల తమ ఆమోదం ప్రకటించియున్నారు. తదనుగుణంగా లోగడ శ్రీ రంగా ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షులై యుండగా ఒకసారి 19-11-1947 వ తేదీన దిల్లీలోను, తిరిగి 12-2-1948 వ తేదీన గుంతకల్లులోను, రాయలసీమ రాజీపత్రములు జరిపించి యుండిరి. ఆ రెండు పత్రములోను ఈ విషయమై పునరాలోచన జరుగకుండా శ్రీ సంజీవరెడ్డి ప్రభృతులేల సహాయ నిరాకరణ మొనర్చినారో దురూహ్యం. పోనీ, రంగాగారికిని, తమకును, అందేవైన గృహ రాజకీయములున్నచో, శ్రీ సంజీవరెడ్డిగారు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులైన పిమ్మటనైనా దీనిని గూర్చి ఆ కమిటీనిగాని, పేరు కమిటీనికాని, వారే యేల సమావేశ పరచలేదు? వీరి అసమర్థతకును, అంతరంగిక స్పర్థలకును, కాంగ్రెసు రాజకీయములకును, ఆంధ్ర మహాజను లందరును శాశ్వతంగా నష్టపడవలసిందేనా? ఈ కర్నూలు నిర్ణయ సమయమునైనా శ్రీబాగ్ ఒడంబడిక స్థానే వేరొక సమగ్ర నిర్ణయమును వీరును, వీరి అనుయాయులును నిర్ణయించి యుండిరా? నిర్ణయించకపోయినచో ఇందుకు ఆంధ్ర మహాజనులు బాధ్యులా?

ఇంతకు యీ ఒడంబడిక షరతులు విషయమై, (రాయలసీమ విద్యాభివృద్ధి, ఆర్థికాభివృద్ధి నీటివనరులను సమకూర్చుట విషయమై ఆశేషణ తేల్చే ఆంధ్రు లెవ్వరూ వుండరు కాని, 1937 నుండి నేటివరకూ మన రాష్ట్రమందు వెలసిన వివిధకాంగ్రెసు మంత్రివర్గములు రాయలసీమ యభివృద్ధికి మెట్టి యత్నములు చేసినవని ప్రశ్నించడం అసమంజసంకాదు. మొన్న 1 వ తేదీన ప్రారంభించిన తుంగభద్ర ప్రాజెక్టుకు ప్రభుత్వం ఆర్థికి జరగు శ్రీ కొంగి రామమూర్తిగారే కారకులు కారా?

శాసనసభలలో అధిక ప్రాతినిధ్యం మూతన రాజ్యాంగమునుబట్టి అశాశ్వతమైనదే కాగా, శేషించిన రాయలసీమ కళాశాలను ఆంధ్ర యూనివర్సిటీలో శేర్పించుట అనే ఒక్క కార్యతయే గదా ఈ రాయలసీమ నాయకులపై యున్నది? కాని, 1937 నుండి నేటివరకు వీరిందును గూర్చి ఏల ప్రయత్నించలేదు, రాయలసీమ నాయకులు కనీసమీ పదహారేండ్లలో ఈ ఒక్క షరతునైనా శిరసావహించి యున్నచో ఈ ఒడంబడిక వల్ల వీరి విజయాప్తి, ఆప్యాయతలో కావికి ప్రకటితమై యుండెడివి. ఈ షరతు యెన్నడో అమలు జరిగి యుండెడిది కాని, యీ ఒడంబడిక కమిటీకి ఆగ్రాసనాధిపతి, అప్పట్లో ఆంధ్ర మహాసభ అధ్యక్షులైనగు శ్రీ కోటిరెడ్డిగారు 1946 లో తాము ప్రశ్నకల్పములా? రాజ్యములు మారడం లేదా? కాలం మారడంలేదా? సందులు మారడంలేదా? 1936 లో ఇంగ్లాండుకు, ఈజిప్టుకు యేర్పడిన ఇంటైయేళ్ళ సంధి యమైందా? 1937 కు 1953 కు మధ్య వచ్చిన రెండవ ప్రపంచ యుద్ధం, భారత స్వాతంత్ర్యసిద్ధి, ఆస్వితీయమైన యిటీవలి శ్రీ బాబ్జీ త్రీనాముగారి ఆత్మార్పణం మన నాయకుల హృదయములను సుడిలాల మొనర్చలేదా? కనీసం రానున్న రాష్ట్ర క్షేమమునైనా వీరు గుర్తించవలదా? ప్రజలన్న వీరి చేతులలో ఆటబొమ్మలా? వీరి రాజకీయ దూరాలోచనలు వట్టి వాచికలేనా?

అందుచేత ఇందెవ్వరును తమ స్వార్థములకై యీ ఒడంబడికను కాని. మరొక విషయమును గాని వినియోగించుకొనక, సర్కార్లు, రాయలసీమ ప్రేమములకు మొదటి యొక నిజమైన ఆంధ్రైక్యతను, ఆంధ్ర క్షేమమును మనస్సులలో నుంచుకొని వ్యవహరించడం ధర్మము, న్యాయము, అవసరము, ఈ సమయంలో మన నాయకులే సంకుచిత హృదయులైతే భావి ఆంధ్ర వ్యవహారమంతా యింత ఒడుదుడుకుగా నుండునో చెప్ప బని లేదు

ప్రజా-సోషలిస్టుపార్టి మహాసభ

ఆగస్టు 2 వ వారంలో

విజయవాడ, జూలై 18—ఆంధ్ర ప్రజా-సోషలిస్టుపార్టీ ప్రత్యేక మహాసభ మద్రాసులో ఆగస్టు 2 వ వారంలో జరుగుతుంది ఆంధ్ర ప్రభుత్వంలో మిశ్రమమంత్రివర్గ నిర్మాణం పట్ల ప్రజా-సోషలిస్టు పార్టీ అవలంబించదగు వైఖరిని గురించి మహాసభలో చర్చించబడగలదని నేడిచ్చట తెలుస్తున్నది.

ప్రధాని మాలెంకోవ్ నాయకత్వానరష్యాలో ఆర్థికాభివృద్ధి

ఉత్పత్తులలో నూటికి పదిపాళ్లు పెరుగుదల

మాస్కో, జూలై 17—రష్యాలో ఈ యేడు మొదటి ఆరు మాసాలలోను, క్రిందటి సంవత్సరం మొదటి ఆరు మాసాలలోకంటె నూటికి పదివంతులచొప్పున వస్తువుల ఉత్పత్తి పెరిగినట్లు నేడు మాలెంకోవ్ ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక వివేదికలో వివరం చేయబడింది క్రిందటి మార్చిలో మార్షల్ స్టాలిన్ మరణానంతరం అధికారంలోనికి వచ్చిన పిమ్మట మాలెంకోవ్ ప్రభుత్వం ప్రకటించిన తొలి వివేదిక ఇదే

పంచవర్ష ప్రణాళికయిన 1953 జనవరి నుంచి జూన్ నెలాఖరులోగా రష్యాలో సాధించబడిన ఆర్థికాభివృద్ధి వివరాలతోకూడిన ఈ ప్రభుత్వ వివేదికను నేడు మాస్కో పత్రికలన్నీ తమ మొదటి పుటలో ప్రముఖంగా ప్రకటించాయి.

ఈ ఆరు మాసాలలోను సాధించబడిన ఆర్థికాభివృద్ధి దేశీయ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేయడానికి క్రిందటి సంవత్సరం అక్టోబరులో సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ 19 వ మహాసభలో ఆమోదించబడిన పంచవర్ష ప్రణాళికకు అనుగుణంగా వున్నదనీ, ప్రణాళిక కార్యక్రమాలు జయప్రదంగా కొనసాగుతున్న వనడానికి ఇదే నిదర్శనమనీ ఈ వివేదికలో పేర్కొనబడింది

కార్మికుల ఉత్పత్తి శక్తి నిరుటి కంటె నూటికి అయిదు పాళ్లు పెరిగిందనీ, దాని ఫలితంగా వస్తువులఉత్పత్తి హెచ్చిందనీ వివరించబడింది

చౌకగా యిండ్లు కట్టుకోడానికి ఉపకరించే సామగ్రిని 1953 లో అధనంగా ఉత్పత్తిచేసి ప్రజలకు విక్రయించవలసినదిగా పరిశ్రమలను మాలెంకోవ్ ప్రభుత్వం ఆదేశించినట్లు పేర్కొనబడింది

బడుగుదేశాలకు సహాయం

కొలంబో ప్రణాళికపై చర్చలో బ్రిటన్ వివరణ

లండన్, జూలై 17—కొలంబో ప్రణాళికపైన బ్రిటిష్ కామన్వెల్త్‌పైన కామన్వెల్త్ విదేశాంగ శాఖ చర్చను ముగించింది. చర్చలో పాల్గొన్నవారు బడుగుదేశాలకు ఇతోధికంగా సహాయం జరగాలని అర్థించారు

వివిధ కార్యక్రమాలకు వివరాలపేర్కొనడంలో రష్యాతంటె బ్రిటన్ ఎంతమాత్రం వెనుకబడరాదని మాజీ రక్షణ మంత్రి మిస్టర్ ఇమాన్యుయల్ షిన్వెల్ చేసిన సూచనను వక్తలలో పెక్కుమంది సమర్థించారు

సమితి సాంకేతిక సహాయ నిధికి రష్యా 10,000,000 డాలర్లను యివ్వడానికి రష్యా చేసుకొన్న నిర్ణయాన్ని వీరు సూచించారు.

బ్రిటిష్ విదేశాంగ ఉపమంత్రి మిస్టర్ హెచ్. ఆర్. నట్టింగ్ ప్రసంగిస్తూ సమితి సాంకేతిక సహాయ నిధికి రష్యా విరాళమీయ బూనడం ముదావహమని, అయితే సమితి సాంకేతిక సహాయ నిధికి రష్యా కంటె బ్రిటన్ 4,00,000 డాలర్లు ఎక్కువగా యిచ్చినదనీ, 1953 లో సాంకేతిక సహాయానికి బ్రిటన్ యిచ్చినది 5,00,000 పౌనులనీ అయితే ఆర్థిక స్థితి మూలంగా అంత సహాయం ప్రస్తుతం చెయ్యజాలదనీ కూడా మిస్టర్ నట్టింగ్ అన్నారు.

LUCAS
(ల్యూకస్ ఎలక్ట్రికల్ ఇక్విప్‌మెంట్)
C.A.V.
సి.ఎ.వి. హ్యూయల్. ఇన్‌జెక్షన్ అండ్ ఎలక్ట్రికల్ ఇక్విప్‌మెంట్
GIRLING
గెర్లింగ్ బ్రేకు అండ్ డాంపర్స్
అసలైన ల్యూకస్ సి.ఎ.వి. అండ్ గెర్లింగ్ స్పేర్‌పార్టులను ఉపయోగించండి.
LUCAS
ల్యూకస్ ఇండియన్ సర్వీస్ లిమిటెడ్
బొంబాయి — కలకత్తా — మద్రాసు.

చక్కని ఫోల్డింగ్ కేమెరాలు
సరసమగు పెలలలో,
నేడు అందాల ప్రియమైన ఫోల్డింగ్ కేమెరాలు యివిగో ... అర్థిక్యతేమియు లేదు వాడుక ఎంతో సులభం. వీటితో కట్టే చిత్రములు ఆకుపచ్చనమగల వారికి తియబడినట్లైతే అంత బాగ్యమేగా మరిఁథను: అయినప్పటికి వాటి వెలలు అసెంబ్లీకు అందుబాటులో నున్నవే. నేడే ఈ సుందరమగు 'బ్రౌనీ' కేమెరాలను మీ కోడక్ డీలరు వద్ద చూడుడు.


రు. 105/-
సిక్స్-20 ఫోల్డింగ్ 'బ్రౌనీ' కేమెరాలు
ప్రతి 'కోడక్' 620 ఫిలిం మీద 2¼"x3¼" కి అల్బం సైజు చిత్రములు పద్నాలు ఎన్/6.3 మెరుగు మెరుగు మోడర్ (చిత్రములో చూపబడినది) తో అడుగులంత సమీపమవనున్న వాటి నకలు పోర్ట్రేటులను తీయ గలదు. మీబను నాళ్లలో అనికి అనుగుణ్యంగా వుండు కరదనట్లు అమర్చు ఇరి యున్నది అందువల్ల 4 కాలపరిమితులలో మీ అవసరమునుబట్టి ఉపయోగించుకొనవచ్చును. ఆ వెలకు ఎంతో మంచి చిత్రగల కేమెరా.
ప్రతిరోజు... ఉత్తమ స్నాపులను తీసే అధిక అవకాశములు
ప్రకాశవంతమైన లేక మసకగానున్న వెలుగులో: నడిచేటు పిలవన్న ద్వారమగల బెన్సు ఉండుట వల్ల ఎట్టివెలుగులోనైనా శోభాయమగు చిత్రములను తీయవచ్చును. ఎన్/6.3 మోడర్‌తో మంచి వెలుగులో ఐస్ట్ రోలు జత కలిపి వేళ్ళ స్నాపులను కూడ తీయవచ్చును.
ఉత్తమ కరదిక చిత్రములు
కదలుచున్న చిత్ర విషయముల స్పష్టమగు ఫోటోలను తీయుటలో అధిక వేగమగల వల్లను మీకు ఎంతోసహాయకారి కొన్నిసాధారణ "యిత్తులలో"తో అధి వేగపు కరదికగలవాటి స్పష్టమగు చిత్రములను తీయగలరు
స్నాపులు రాత్రులందు కూడా
ఐస్ట్ రోలుంగాని, రాత్రిందుగాని అత్యుత్తమగు ఫటుంబి స్నాపులు తీయ